ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్ రూరల్, మార్చి 22: ప్రతి వర్షపు నీటిబొట్టునూ ఒడిసిపట్టాలని, నీటి వృథాను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎల్ఎండీ కాలనీలోని మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, మాట్లాడారు. ఇక్కడ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ ఎస్ఈ కే రాములు, ఈఈలు అంజన్‌రావు, రామ్ కుమార్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు
వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీతో రియల్ బూమ్.
30 వేల ఎకరాలలో అత్యంత అభివృద్ధి చెందుతున్న 4th సిటీలో ప్లాట్లు కొనండి... మంచి రాబడి... 6 వేలకే 1 చ॥గజం. Cont: 8008091512.
NT-329885

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

చొప్పదండి పట్టణంలో కళ్లెం ప్రవీణ్ రెడ్డి మక్క పంటను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

ఎకరాకు రూ.20వేల పరిహారం చెల్లించాలి

- మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలి
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, మార్చి 22: చొప్పదండి నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాలకు నేలకొరిగిన పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. శనివారం చొప్పదండి మండలంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి అకాల వర్షాలకు నేలకొరిగిన పంటలను, చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చొప్పదండి నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతులు వందల ఎకరాల్లో మక్క, వరి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఎండిపోయిన, వర్షానికి నేలకొరిగిన పంటలను సర్వే చేసి రైతులకు పరిహారం వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యానికి రైతుకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ రాజేశ్వరికి సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య- వినయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, నాయకులు నల్లమాచు రామకృష్ణ, కొత్తూరి మహేశ్, దండె కృష్ణ, బత్తిని సంపత్, అజ్జు, మావురం మహేశ్ తదితరులున్నారు.

336 ఎకరాల్లో పంట నష్టం

- డీఏవో భాగ్యలక్ష్మి వెల్లడి

కరీంనగర్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): అకాల వర్షం కారణంగా 336 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. అత్యధికంగా 206 మంది రైతులకు చెందిన 321 ఎకరాల్లో మక్క, ఏడుగురు రైతులకు చెందిన 15 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు వెల్లడించారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, రుక్మాపూర్, రామడుగు మండలం వెలిచాల, వన్నారం, గోపాల్‌రావుపేట, కరీంనగర్ మండలం గోపాల్‌పూర్, చామన్‌పల్లి, నగునూర్, ముగ్ధుంపూర్, ఇరుకుల్ల, చెర్లభూత్కూర్, కొత్తపల్లి మండలం నాగులమల్యాల, కొత్తపల్లిలో అకాల వర్షం ప్రభావం చూపినట్లు డీఏవో తెలిపారు. కాగా, రామడుగు మండలం వెలిచాలలో 120, కరీంనగర్ మండలం చెర్లభూత్కూర్‌లో 50 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

రాజకీయాలు మాని రైతులను ఆదుకోండి

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్


నగునూర్‌లో దెబ్బతిన్న మక్క పంటను పరిశీలిస్తున్న బండి సజయ్‌కుమార్

కరీంనగర్ రూరల్, మార్చి 22: రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలు మాని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కోరారు. అకాల వర్షంతో కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని దెబ్బతిన్న పంటను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే దిశగా తక్షణం సర్వే చేయించాలన్నారు. యుద్ధప్రాతిపదికన రైతులకు పరిహారం అందించాలని కోరారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

రూ.25వేల చొప్పున నాలుగెకరాలు కౌలుకు తీసుకున్న. నీళ్లు తక్కువ ఉన్నాయని మక్క సాగు చేసిన. ఎకరానికి రూ.25 వేల చొప్పున నాలుగెకరాలకు కలిపి ఇప్పటి వరకు రూ.లక్ష పెట్టుబడి పెట్టిన. మరో పది రోజుల్లో పంట చేతికి వచ్చేది. ఇంతలోనే చెడగొట్టు వాన పడడంతో మూడెకరాల్లో మక్క నేలకొరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి.

- కళ్లెం ప్రవీణ్‌రెడ్డి, రైతు (చొప్పదండి)

ఎవుసం కౌలుకు పట్టి రోడ్డునపడ్డం

చెర్లభూత్కూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద రూ.8వేల చొప్పున ఎకరం, మరో చోట రూ.12.500 చొప్పున మూడెకరాలు కౌలుకు తీసుకున్న. మొత్తం నాలుగెకరాల్లో మొక్కజొన్న పంట వేసిన. ఎకరానికి రూ.20వేల చొప్పున పెట్టుబడి పెట్టిన. చెడగొట్టు వానతో మూడెకరాల్లో కంకి వేస్తున్న దశలో కర్ర విరిగి కిందపడ్డది. చేను మంచిగున్నది.. అప్పులు తీరుతాయనుకుంటే రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ఇప్పుడేమో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదాయే. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

- చిట్కూరి మల్లేశ్, చెర్లభూత్కూర్ (కరీంనగర్ రూరల్)

11ఎకరాల్లో మక్క అడ్డంపడ్డది

నగునూర్ గ్రామంలోని జూబ్లీనగర్ రోడ్డులో రూ.15వేల చొప్పున 11ఎకరాలు కౌలుకు తీసుకున్న. మొత్తం 11ఎకరాల్లో మక్క వేసిన. ఇప్పుడిప్పుడే చేను కంకిపోస్తున్నది. ఇప్పటికే ఎకరానికి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టిన. శుక్రవారం వడగండ్ల వాన పడడంతో మొత్తం మక్కచేను అడ్డంపడ్డది. ఇప్పటికే రూ.5లక్షల వరకు ఖర్చు చేసిన. ఇప్పుడేం చేయాల్నో అర్థమైతలేదు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలె.

- ఏగుర్ల మహేందర్, నగునూర్ (కరీంనగర్ రూరల్)

బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ 11న

కోర్టుచౌరస్తా, మార్చి 22: కరీంనగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ 2025-26 ఎన్నికలు ఏప్రిల్ 11న నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్ తెలిపారు. సీనియర్ న్యాయవాది కే మాధవరావు ఎన్నికల అధికారిగా, ప్రస్తుత అసోసియేషన్ సహకారంతో ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ సూచించినట్లు పేర్కొన్నారు. కాగా, బార్ కౌన్సిల్ ఇదివరకు ఏప్రిల్ 4న ఎన్నికలు నిర్వహించాలని అడహక్ కమిటీని ప్రకటించింది. దీనిపై అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అభ్యర్థనపై ఎన్నికల తేదీ 11కు మార్చినట్లు బార్ కౌన్సిల్ ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి సోమవారం ప్రకటించనున్నట్లు సమాచారం.

సౌర విద్యుత్‌కు మంచి ఆదరణ

ముకరంపుర, మార్చి 22: రానున్న రోజుల్లో సౌర విద్యుత్‌కు మంచి ఆదరణ ఉంటుందని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. టీజీఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయ సమావేశం మందిరంలో విద్యుత్ సంస్థ ఎస్ఈ రమేశ్ బాబు అధ్యక్షతన సోలార్ పవర్ దరఖాస్తుదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ లీడ్ బ్యాంకు అధికారి ఆంజనేయులు, రెడ్కో అధికారి అజయ్, డీఈలు, ఏడీఈలు, దరఖాస్తుదారులు ఉన్నారు.

డీఈవో దురుసు ప్రవర్తన మార్చుకోవాలి

కమాన్‌చౌరస్తా, మార్చి 22 : జిల్లా విద్యా శాఖ అధికారి తన దురుసు ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే, ఆందోళనకు వెనుకాడేది లేదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, తూముల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీఈవో జూమ్ మీటింగులు పెట్టిన సందర్భంలో ఏ ప్రధానోపాధ్యాయుడైనా కింది స్థాయిలో ఉండే సమస్యలు, సందేహాల నివృత్తి కోసం ఏ విషయమైనా దృష్టికి తీసుకువస్తే దుర్భాషలాడడం, భయభ్రాంతులకు గురి చేయడం చేస్తున్నారని వారు ఆరోపించారు.

మానకొండూర్, వీణవంక పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ నాయకులు

ఇదేం ప్రజాపాలన?

- ఇంకెన్నాళ్లీ ఈ అక్రమ అరెస్ట్‌లు
- సర్కారు తీరుపై బీఆర్ఎస్‌వీ నాయకుల ఆగ్రహం
- అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అదుపులోకి తీసుకున్న పోలీసులు

చిగురుమామిడి పోలీసుల అదుపులో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి

కార్పొరేషన్/చొప్పదండి/హుజూరాబాద్‌టౌన్/వీణవంక/మానకొండూర్/రామడుగు/చిగురుమామిడి/గంగాధర, మార్చి 22: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమైన బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్‌వై నాయకులను జిల్లా వ్యాప్తంగా పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. దీంతో కాంగ్రెస్ సర్కారు తీరుపై బీఆర్ఎస్‌వీ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం ప్రజాపాలన.. ఇంకెన్నాళ్లీ ఈ అక్రమ అరెస్ట్‌లు అని మండిపడ్డారు. శనివారం తెల్లవారుజామున 4గంటలకు హుజూరాబాద్ బీఆర్ఎస్వీ నాయకులు అమ్జద్, అఖిల్, అనురాగ్, కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేత దూలం సంపత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. చొప్పదండిలో బీఆర్ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు బంధారపు అజయ్ కుమార్, యువజన విభాగం మండలాధ్యక్షుడు మారం యువరాజ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భక్తు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి జనపశేఖర్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు సిరవేణి శ్రీకాంత్, విద్యార్థి భాగం పట్టణాధ్యక్షుడు నరేశ్, రావణ్, మండల జనరల్ సెక్రటరీ దాసరి అనిల్, మోదుంపల్లి రాజేందర్, పోరండ్ల నితీశ్, ఎండీ షరీఫ్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారిని పరామర్శించారు. మానకొండూర్‌లో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రం కిరణ్‌గౌడ్, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు రాయికంటి కిరణ్, మండల ఇన్‌చార్జి దండబోయిన శేఖర్‌ముదిరాజ్, వీణవంకలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఆవుల తిరుపతియాదవ్, అప్పని హరీశ్‌వర్మ, రాపర్తి అఖిల్‌గౌడ్, ఓంప్రకాశ్, రామడుగులో బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు ఆరెపల్లి ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు మచ్చ రమేశ్, గంగాధర మండలంలో బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు సాయిల్ల సంతోష్, చిగురుమామిడిలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తాటికొండ సందీప్‌రెడ్డి, రేకొండ యూత్ గ్రామాధ్యక్షుడు పడాల ఆదిత్యను పోలీసులు అరెస్ట్ చేశారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

కమాన్‌చౌరస్తా, మార్చి 22 : జిల్లా కేంద్రంలోని పలు పదో తరగతి పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ ముకరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోటలోని ధన్గర్ వాడీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ సరళిని పరిశీలించారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జమ్మికుంట కేవీకేలో 'కిసాన్ మేళా'

జమ్మికుంట, మార్చి22: పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పత్తి సాగులో అధిక సాంద్రత విధానంపై 'కిసాన్ మేళా' కార్యక్రమాన్ని నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పత్తికి డిమాండ్ ఉందని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన అనుప్రయోగ సంస్థ జోన్ 10 డైరెక్టర్ డాక్టర్ షేక్ మీరా, జగిత్యాల ఏడీఆర్ డాక్టర్ శ్రీలత, డీఏవో భాగ్యలక్ష్మి, కేవీకే హెడ్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్ రావు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

పుట్టెడు దుఃఖంలో పరీక్షకు హాజరు

శంకరపట్నం, మార్చి 22: కొత్తగట్టు గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని పుట్టెడు దుఃఖంలో పరీక్ష రాసింది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తగట్టుకు చెందిన చీర్లవంచ ప్రియాంక-శ్రీధర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఓ కొడుకు ఉన్నారు. ప్రియాంక కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. ఆమె పెద్ద కూతురు పౌర్ణమి వేములవాడలోని జ్యోతిరావు పూలే పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. తల్లి మృతి చెందిన విషయం దిగమింగుకొని పౌర్ణమి పరీక్ష రాసింది. తర్వాత విద్యార్థినిని బంధువులు కొత్తగట్టుకు తీసుకువచ్చారు. అనంతరం ప్రియాంక అంత్యక్రియలు నిర్వహించారు.

అట్టహాసంగా 'అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్' వార్షికోత్సవం

నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు, వారి తల్లులు

కమాన్‌చౌరస్తా, మార్చి 22 : అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ స్కూల్ వార్షికోత్సవాలు 'రీజాయిస్' పేరుతో నగరంలోని ఒక ప్రైవేటు హాల్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా వేడుకలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, వాటిపై ఆసక్తి చూపేలా ప్రోత్సాహకాలను అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలు, ప్రతిభా పాటవ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాన్ని సక్సెస్ చేయాలి

శంకరపట్నం, మార్చి 22: నేడు కరీంనగర్ వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు తరలి వచ్చి సక్సెస్ చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా 10 గంటలకు రేణికుంట టోల్‌గేట్ నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు ఘన స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు.

అనుమతిలేని ఇటుక బట్టీలపై చర్యలేవి?

కలెక్టరేట్, మార్చి 22 : ఎలాంటి అనుమతుల్లేకుండా కొనసాగుతూ, వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవడంలో తాత్సారమెందుకు చేస్తున్నారో చెప్పాలని, పర్యావరణ ఉద్యమకారుడు క్యాదాసి ప్రభాకర్ ప్రశ్నించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ బట్టీలపై చర్యలు తీసుకోవాలంటూ శనివారం డీఆర్‌వోను కలిసి, వినతిపత్రం అందజేసిన అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మాట్లాడారు. మండలంలోని కమాన్‌పూర్ గ్రామ పరిధిలో గల ప్రభుత్వ భూమిలో ఇష్టారాజ్యంగా బట్టీలు నడుపుతుండగా, సమీపంలోని పలు కాలనీల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నారన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఇప్పటివరకు పదిసార్లు ఫిర్యాదు చేశామని, ప్రజావాణిలో సైతం బాధితులతో కలిసి వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా, పరిష్కరించాలని ఆదేశించినా, చర్యల్లేవన్నారు. కలెక్టర్ సత్వరమే స్పందించి ఇటుక బట్టీల నిర్వాహకులపై కొరడా ఝుళిపించాలని కోరారు.

హైకోర్టు ఉత్తర్వులు వెంటనే అమలు చేయాలి

కలెక్టరేట్, మార్చి 22 : విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్లుగా ఎంపికైన అభ్యర్థులకు వెంటనే ఉద్యోగాలివ్వాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సత్వరమే అమలు చేయాలని, 2006 నోటిఫికేషన్ సెలెక్టెడ్ లైన్‌మెన్లు డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, శనివారం డీఆర్‌వోను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్‌పిడిసిఎల్ పరిధిలో 1,500 మంది ఎంపిక కాగా, 1,110 మందికి మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించారని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా కరుణించి, కోర్టు ఉత్తర్వుల మేరకు తమకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. డీఆర్‌వోను కలిసిన వారిలో 2006 సెలెక్టెడ్ లైన్‌మెన్లు ఎం.ప్రవీన్‌కుమార్, బి.మల్లేశం, ఎం.భీమయ్య, జి.సంపత్, కె.శ్రీనివాస్, సిహెచ్.వెంకటేశంతో పాటు 50 మంది ఉన్నారు.

కార్మికులను నిర్బంధించడమే ప్రజా పాలన?

తెలంగాణచౌక్, మార్చి 22: తమ సంక్షేమ హక్కుల కోసం డిమాండ్ చేస్తూ శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిరసన తెలిపేందుకు వెళ్లిన అసంఘటిత రంగ కార్మికులను పోలీసులు అడ్డుకొని నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరించిన తీరుపై యూనియన్ నాయకులతో కలిసి నగరంలో గంజ్ సెంటర్లో శనివారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.

ఏకశిల పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

హుజూరాబాద్ రూరల్, మార్చి 22: తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో హుజూరాబాద్ పట్టణానికి చెందిన రవి రాజేశ్వర మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ అమృత్, మహేశ్ విద్యార్థిని, విద్యార్థుల దంతాలు, చిగుళ్లను పరీక్షించి తగిన సూచనలు చేశారు, దంత క్షయం, దంతాల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దూడల నరేశ్, అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌చార్జి శ్రావణి, స్టాఫ్ ఇన్‌చార్జి శరత్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ వితరణ

మసీద్ కమిటీకి మైక్ సెట్‌ను అందజేస్తున్న జయపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు

గంగాధర, మార్చి 22: మంగపేట గ్రామ పంచాయతీ పరిధిలోని తుర్కాశినగర్‌లో నూతనంగా నిర్మించిన మసీద్‌లో మైక్ సెట్ లేకపోవడంతో మసీద్ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొత్త జయపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన జయపాల్‌రెడ్డి రూ.30 వేల విలువైన మైక్‌సెట్‌ను పంపించగా, జయపాల్‌రెడ్డి మిత్ర మండలి సభ్యులు శనివారం మసీద్ కమిటీ సభ్యులకు అందజేశారు. జయపాల్‌రెడ్డికి మసీద్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మిత్ర మండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, పొన్నం పరశురాములు, భైరి గంగారెడ్డి, మసీద్ కమిటీ సభ్యులు ఇమామ్, ఖాసీం, హుస్సేన్, కరీం, బడా కరీం, మోమినొద్దీన్, మౌలానా, అలీ, సలీం ఉన్నారు.

108 నుంచి ప్రైవేట్ అంబులెన్స్‌కు..

- ప్రభుత్వ దవాఖాన నుంచి ప్రైవేట్ హాస్పిటల్‌కు..
- దౌర్జన్యంగా పేషెంట్లను తరలిస్తున్న ఇతర అంబులెన్స్‌లు

108 వాహనం నుంచి రోగిని ప్రైవేట్ అంబులెన్స్‌లోకి తరలిస్తున్న డ్రైవర్

విద్యానగర్, మార్చి 22: ప్రమాదాల్లో గాయపడి 108కు ఫోన్ చేసిన పేషెంట్లను ప్రభుత్వ జనరల్ దవాఖాన నుంచి ప్రైవేట్ హాస్పిటళ్లకు తరలిస్తున్న తీరు కరీంనగర్ జిల్లా కేంద్రంలో విస్మయాన్ని కలిగిస్తోంది. శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన మల్లేశం ఇంట్లో పని చేస్తుండగా, పైన బండ పడడంతో కాలు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబ సభ్యులు 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది ప్రభుత్వ జనరల్ దవాఖానకు తీసుకువచ్చారు. అప్పటికే అక్కడ వేచి ఉన్న ఓ ప్రైవేట్ అంబులెన్స్ మల్లేశంను తమ అంబులెన్స్‌లోకి మార్చే ప్రయత్నం చేశారు. దీంతో 108సిబ్బంది సదరు ప్రైవేట్ అంబులెన్స్‌తో గొడవకు దిగారు. ప్రభుత్వ దవాఖానలో అడ్మిట్ చేస్తామని చెప్పినా వినకుండా.. పేషెంట్ తన ఇష్టంతో వస్తున్నాడని చెప్పి అంబులెన్స్ డ్రైవర్ మల్లేశంను తన వాహనంలోకి మార్చుకుని అక్కడి నుంచి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఈ విషయమై 108 అధికారులను వివరణ కోరగా, ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు కొందరు తమ సిబ్బందిని బెదిరించి ప్రభుత్వ జనరల్ దవాఖాన నుంచి దౌర్జన్యంగా పేషెంట్లను తరలిస్తున్నారన్నారు. ఈ విషయం దవాఖాన అధికారుల దృష్టిలో కూడా ఉందని, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హుజూరాబాద్ (02131) శాఖ, ఇం.నెం.20-558, గాంధీనగర్ రోడ్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా-505468, ఇమెయిల్: ubin0802131@unionbankofindia.bank

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)

**దిగువ వారికి: రుణగ్రహీత(లు): శ్రీమతి పాలుసాని రజిత భర్త శ్రీ పి.శ్రీన